తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
27 మార్చి 2025
పేజీలు : 08
Follow :



# కల్వరి చర్చిలో మెగా రక్తదాన శిబిరం

- **ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి, మార్చి 26, (జనంసాక్షి) :** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానం అని పాస్టర్ ప్రవీణ్ – సిస్టర్ షారోన్ ఫౌండేషన్లు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు మేలు చేస్తూనే గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ ఏడాది కూడామెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రశంసించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో ప్రవీణ్ – షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించి, ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్తం దొరకక తలసీమియా, సికిల్ సెల్ రోగులతో పాటు అనేక మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటారని అన్నారు. అలాంటి వేళలో ప్రవీణ్ – షారోన్ ఫౌండేషన్లు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. 2016 నుంచి అనేకసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించిన ప్రవీణ్ – షారోన్ ఫౌండేషన్లు బెల్లంపల్లి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న తలసీమియా, సికిల్ సెల్ రోగులకు ప్రాణదాతలుగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు మిగతా 2లో..

# పంచాయతీ ఎన్నికలపై సస్పెన్స్!

*“ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెలా వడ్డీలు కట్టడానికే కోట్లాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఓ వైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. మరోవైపు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తే పోటీ చేద్దామని ఆశించిన వారికి నిరాశే మిగులుతుంది. గత సర్పంచులకు ఒక్కొక్కరికి దాదాపుగా 20 నుంచి 50 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయన్న ప్రచారం నేపథ్యంలో ప్రస్తుతం లక్షలు ఖర్చు చేసి పోటీ చేయడానికి అభ్యర్థులు వెనుకంజ వేస్తున్నారన్న టాక్ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ముందుకు వస్తారా.. లేక వెనుకంజ వేస్తారా అనే సందిగ్ధం నెలకొంది.*

**– భీమదేవరపల్లి, మార్చి 26(జనం సాక్షి)**

పంచాయతీల్లో పాలన ముగిసిన 13 నెలలు పూర్తవుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం తో పోటీలో ఉంటామని ఆశలు పెట్టుకున్న ఆశావహులు ఆలస్యం అవుతుండడం, ప్రస్తుత పరిస్థితులను బట్టి కాస్త వెనుకంజ వేస్తున్నట్టుగా అర్థమవుతుంది.




అంతేకాకుండా గతంలో పనిచేసిన సర్పంచులు ఆయా గ్రామాల్లో చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న నూతన పంచాయతీ పాలకవర్గాలకు కూడా నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో పోటీకి వెనుకంజ వేయడానికి ఇదో కారణంగా కూడా అనుకుంటున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పోటీ చేసి తీరా గెలిచాక ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏంటి..? అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కో సర్పంచ్ సుమారు 20 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. బిల్లుల కోసం అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగితే ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందని, ప్రస్తుతం బిల్లులు ఇచ్చే పరిస్థితి లేదని ముఖం ముందే చెబుతుండడంతో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి చాలామంది వెనకడుగు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

### గ్రామాల్లో పడకేసిన పాలన...

గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో ముందుండే సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో పాలన పడకేసింది. ప్రజలు ఏదైనా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటే మిగతా 2లో..

# ప్రాపర్టీ టాక్స్ , ఎల్ఆర్ఎస్‌పై అధికారులు దృష్టి పెట్టాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
- **ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన**

ఖానాపూర్ రూరల్ 26 మార్చి (జనం సాక్షి): ఖానాపూర్ మండలంలోని మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు మోడల్ విలేజ్ గా ఎన్నుకున్న అడవి సారంగాపూర్ గ్రామంలో ఇప్పటికే 13 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ చేయడం జరిగిందని అన్నారు మార్కింగ్ చేయడం జరిగింది కాబట్టి అర్హులు తొందరగా పనులు స్టార్ట్ చేయాలని ఆమె సూచించారు సారంగాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ గంగాదేవి అక్కడే ఉండడంతో అడవి సారంగాపూర్ గ్రామస్తులు ఏ విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై రెస్పాన్స్ ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అలాగే ఖానాపూర్ మున్సిపల్ ప్రజలు ప్రభుత్వం అందించిన ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రాపర్టీ టాక్స్ కట్టే విధంగా చూడాలని అధికారులకు సూచించారు ఈ ఎల్ ఆర్ ఎస్ మేళా ఈనెల 31 వరకు మాత్రమే ఉన్నందున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత రెడ్డి ఎంపీడీవో సుజాత ఎంపీ ఓ రత్నాకర్ రావు డి పి ఆర్ ఓ విష్ణు మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ



ఏపిఓ రమేష్,స్వామి అధికారులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

**నల్లబెల్లి, మార్చి 26 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గడువులోపు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈనెల 31 లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఖాతాలో రూ. 1 లక్ష జమ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడితే కటిక చర్యలు తీసుకుంటామని అన్నారు. వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా గ్రామాలల్లో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నారక్కపేట గ్రామంలో మిషన్ భగీరథ పంప్ హౌస్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో నర్సింహమూర్తి, ఏపిఎం వెంకట్ నారాయణ, ఎస్సై గోవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలపై సస్పెన్స్!

స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల అవసరం చాలా ఉంటుంది. అయితే వార్డు సభ్యుల నుంచి మొదలుకొని జడ్పీ చైర్మన్ వరకు కూడా ఎవరు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వారు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పట్టించుకునే వారే లేరని ఆవేదన..**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ విషయం పక్కన పెడితే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటున్నారని కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర వేదనకు గురవుతున్నారన్న ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని విడిచి వెళ్ళలేదు. అయినా వారిని ఏకతాటిపైకి తెచ్చి దూరం కాకుండా చేసుకోవడంలో ముఖ్య నాయకులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే పరిస్థితి ఉందని, బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని కిందిస్థాయి క్యాడర్ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో ధైర్యంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఉందన్న భావన కిందిస్థాయి క్యాడర్ లో ఉందన్న ప్రచారం సాగుతోంది.

**అభివృద్ధికి నిధులు వచ్చేనా...**

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ప్పటికీ గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తాయో... రావో.. అనే సందిగ్ధంలో ఆశావాహులు ఉన్నారు. పోటీ చేసి గెలుపొందాక తీరా ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే ప్రజల వద్ద తమ పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితులే ప్రభుత్వం వద్ద ఉంటే నిధులు వస్తాయనే గ్యారెంటీ లేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## జన సంచారంలోకి భారీ కొండ చిలువ



**నిర్మల్ రూరల్, మార్చి27 (జనంసాక్షి)** కొండ చిలువలు అటవీ ప్రాంతాల్లో కనిపిస్తుంటాయి. అలాంటిది ఏకంగా జిల్లా కేంద్రం లోని కావేరినగర్ సమీపం లో సోమవారం రాత్రి కంట పడడం తో ఒకింత భయాందోళనకు గురయ్యారు కాలని వాసులు.వెంటనే పాములు పట్టడంలో నేర్పరి అయిన షేక్ యాసిన్ కు సమాచారం ఇవ్వగా స్పందించిన ఆయన అక్కడికి చేరుకొని చాకచక్యం గా ఓయింటి ప్రహరీ కు ఆనుకొని మాటువేసి ఉన్న భారీ కొండ చిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశాడు. కాగా నివాస ప్రాంతాల్లో, ఇంటి పరిసరాల్లో సర్పాలు కనిపిస్తే తన ఫోన్ నెంబర్ 97044 22950 కు సంప్రదించాలని యాసిన్ తెలిపారు.

## నీటి ఎద్దడిని నివారించాలని కలెక్టర్‌కు వినతి



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి).:** పట్టణంలో నీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ బుధవారం కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ గారిని కలిసి విన్నవించడం జరిగింది.అదిలాబాద్ పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి ఎప్పుడు లేని విధంగా నీటి ఎద్దడి కొనసాగుతుంది. అదేవిధంగా మరో రెండు నెలల్లో అతి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నందున దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా లాండసాంగి వద్ద రెండు చెక్ డాంలు మరియు మావల వాటర్ వద్ద మట్టి పూడికతీత అదేవిధంగా పట్టణంలో మరో 10 వాటర్ ట్యాంకర్లు కొనుగోలు చేయాలని అదేవిధంగా కాలనీలలో ఉన్న ప్రతి వాటర్ ట్యాంకు వద్ద మరో పెద్ద బోర్లు వేసి వాటి నీటిని ట్యాంకు ఎక్కించాలని, నీటి సమస్యను తీర్చాలని అదేవిధంగా నిర్మల్ నుండి వచ్చే మిషన్ భగీరథ నీరు కూడా నిరంతరంగా వచ్చేటట్లు చేయాలని గౌరవ తాజా మాజీ కౌన్సిలర్లు కలెక్టర్ గారికి తెలపడం జరిగింది. ఆయన దానికి సానుకూలంగా స్పందించి ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఎస్టిమేషన్ చెక్ డాంల కొరకు ఏర్పాటు చేయాలని , మున్సిపల్ కమిషనర్ గారికి కూడా వెంటనే బోర్లు మరియు మరో ఐదు ట్యాంకర్లు మున్సిపల్ ద్వారా కొనుగోలు చేసి అరేంజ్ చేయాలని వెంటనే తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీర్ రంజాని ,కలాల శ్రీనివాస్,బండారి సతీష్ , సంద నర్సింగ్ , ఆవుల వెంకన్న , దర్శనాల లక్ష్మణ్ , ఇజ్జగిరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**ఖానాపూర్ రూరల్ 26 మార్చి (జనం సాక్షి):** అక్రమంగా బుధవారం పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ కడెం నుండి తర్లపాడ్ వస్తున్న ఆటో లో పరిశీలించగా ఆటోలో ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ను గుర్తించి ఆటోని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న షేక్ రహమత్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బెల్లంపల్లి, మార్చి 26, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం వేమనపల్లి మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. తలండి పెద్ద మల్లయ్య, తులశక్క, వెంకన్న, మౌనిక, శ్యామ్ రావు, కామెర రజిత, మధుకర్, సువర్ణ, బోగారపు శంకర్, లక్ష్మీ, ఒడిల రాజ్ కుమార్ లకు మంజూరైన 2,64000/- విలువ గల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముల్కల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఒడిల రాజన్న, కుర్రు వెంకటేశం, ముజ్జు, తోకల రాంచందర్, మధుసూదన్, కుమ్మరి శ్రీనివాస్, కుమురం రమేష్, కుబిడే కిష్టయ్య, దండెర మహేష్, నానయ్య, వినోద్ రెడ్డి, జలందర్ సింగ్, వెంకటేష్ గౌడ్, దొబ్బల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో అభివృద్ధి శూన్యం ఆర్భాటాలు అధికం

● **బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండీ అఫ్జల్**



**బెల్లంపల్లి, మార్చి 26, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో అభివృద్ధి శూన్యం, ఆర్భాటం అధికం అని బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండీ అఫ్జల్ ఆరోపించారు. బెల్లంపల్లి ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని, నేడు మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 100% ఇంటి పన్నులు వసూలు చేసే శ్రద్ధ బెల్లంపల్లి పట్టణ సమస్యలపై, అభివృద్ధిపై చూపెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బెల్లంపల్లి బూడిద గడ్డ బస్తీలో గతంలో రైతు బజారు ఏర్పాటు చేసి ప్రజలకు కూరగాయలు అందుబాటులో ఉండే విధంగా ఉండే రైతు బజార్ని ఇప్పటి మున్సిపల్ కమిషనర్ రైతు బజార్ దౌర్జన్యంగా తీసివేసి అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ప్రజల యొక్క ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాడని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ అభివృద్ధి ఈ విధంగా బెల్లంపల్లి పట్టణ ప్రజలకు కనిపిస్తుందని వ్యంగ్యంగా అన్నారు. బెల్లంపల్లి పట్టణ ప్రజల బూడిద బస్తీ ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వెంటనే డంపింగ్ యార్డ్ తొలగించి, రైతు బజారు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లిలో దాదాపు 2600 ఎకరాలప్రభుత్వ భూములు ఉండగా రెవిన్యూ అధికారులకు, మున్సిపల్ అధికారులకు చెత్త డంపు చేయడానికి భూమి దొరకకపోవడం వీరి పనితనానికి నిదర్శనం అన్నారు. బూడిద గడ్డ బస్తీలోని డంపింగ్ యార్డ్ ని తొలగించి రైతు బజార్ ఏర్పాటు చేస్తూ బెల్లంపల్లిలో ప్రజలకు ఇబ్బంది కాకుండా ఐదు ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కల్వారి చర్చిలో మెగా రక్తదాన శిబిరం

చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనికి అందరూ సహకరించాలని కోరారు.

**ఆసుపత్రి, నిత్య అన్నదానం ఏర్పాటు చేస్తాం.**

పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రవీణ్ – షారోన్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ తెలిపారు. అంతేకాకుండా పేదల ఆకలి తీర్చేందుకు నిత్య అన్నదాన కార్యక్రమం కూడా ప్రారంభిస్తామన్నారు. గత 20 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య శిబిరాలు, నిత్య అన్నదానం, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ, బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తూ వచ్చామని తెలిపారు. ఇప్పటివరకు వందలాది యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశామని వివరించారు. బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ, ఏసీపీ ఎ రవికుమార్, మాజీ జెడ్పీటీసీ కారుకూరి రాంచందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ నాయకులు



**నెరడిగొండ మార్చి 26 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుకూరి నరేందర్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గంగాధర్‌లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న అమృతరావ్ పాటిల్ చట్లపల్లిఅనిల్ పాలశంకర్ నాయుడు రవి సద్దాం విద్యాసాగర్ రెడ్డి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మార్చి 26, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తాలో బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 325వ సారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి కార్యక్రమం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత శుభం టెక్స్ టైల్స్, ఫ్యాషన్స్ బెల్లంపల్లి సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం లో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత శుభం గోపి, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు నరేందుల రామకృష్ణ, నిచ్చకోలా గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

● నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్



బెల్లంపల్లి, మార్చి 26, (జనంసాక్షి) : మాజీ మంత్రి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు పార్టీ అధిష్ఠానం మంత్రి పదవి ఇవ్వాలని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాల నుండి గత పాలకుల హయంలో బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు మంత్రి పదవి ఇస్తే బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యే వినోద్ మచ్చలేని నాయకుడిగా గుర్తించి బెల్లంపల్లి ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో పట్టం కట్టారన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ సౌమ్యుడు, నీతి, నిజాయితీకి మారుపేరు, అజాత శత్రువు, ముక్కుసూటి మనిషి అని, శత్రువును సైతం పల్లెత్తు మాట అనని వ్యక్తి అని కొనియాడారు. ఎమ్మెల్యే వినోద్ కు మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భూ కబ్జాలు లేకుండా చేస్తారని అన్నారు. మచ్చలేని నాయకుడిగా రాజకీయాలు కొనసాగించడంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముందుంటారని వివరించారు. గతంలో కూడా గడ్డం వినోద్ మంత్రిగా చేసిన అనుభవం ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వినోద్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పెద్ద మొత్తంలో నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. అప్పుడు ఆయన చేసిన అభివృద్ధి ఫలాలే నేడు దర్శనం ఇస్తున్నాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీగా ప్రజలలో ఒక నమ్మకం ఉందని, బెల్లంపల్లి నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ అయినందున గడ్డం వినోద్ కు మంత్రి పదవి ఇస్తే బెల్లంపల్లి నియోజకవర్గం మాత్రమే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలందరి తరఫున బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల మీనాక్షి నటరాజన్ ను కోరుతున్నట్లు ఆయన వివరించారు.

# జర్నలిస్టులకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

● టీయూడబ్ల్యూజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్షులు రవీందర్



నిర్మల్ రూరల్, మార్చి26 (జనంసాక్షి) : గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు నియోజవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వాలని టియూడబ్ల్యూజే ఐజేయూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్యలు డిమాండ్ చేశారు.. బుధవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశాలు ఇవ్వాలని, నియోజవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే ఇండ్ల స్థలాలు ఇళ్లు కట్టిస్తామన్న ఎమ్మెల్యేల మాటలు నిలబెట్టుకోవాలని అన్నారు. నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మాణం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై స్థానిక ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో చర్చించి ఇళ్లస్థలాల పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేయాలన్నారు.





# దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

● జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ

జనగామ ప్రతినిధి, మార్చి 26(జనంసాక్షి): జనగామ పట్టణంలోని పోలీస్ స్టేషన్, నెహ్రూ పార్క్ దగ్గర రెండు చలివేంద్రలు జీవన్ గ్రీన్ హోప్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా జనగామ సీఐ దామోదర్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు అని జీవన్ గ్రీన్ హోప్ సొసైటి వ్యవస్థాపకులు దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎస్సై , సిబ్బంది,గ్రీన్ హోప్ సొసైటి సభ్యులు పానుగంటి ప్రవీణ్, రాజు కుమార్,గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, యమంకీ విజయ్, ఎండీ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలో దరఖాస్తు చేసుకోండి

● మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్

మహా ముత్తారం మార్చి 26( జనం సాక్షి) గడువులోపు మీ సేవలో దరఖాస్తు చేసుకొని సంబంధిత పత్రాలు ఒక జిరాక్స్ సెట్స్ మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.రాజీవ్ యువ వికాస్ - 2025 మహాముత్తారం 24 గ్రామపంచాయల ప్రజలకు ఏమనగా రాజీవ్ యువ వికాస్ - 2025 పథకం కింద అన్ని కులాలకు వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రు:50000 100% సబ్సిడీ రు:500001/- నుండి 100000/-90% సబ్సిడీ.100001/- నుండి 200000/-80% సబ్సిడీ.200001/- నుండి 400000/-70% సబ్సిడీ కలదు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సమర్పించవలసిందిగా తెలిపారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న జ్యూస్ పాయింట్ తొలగించాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



పరకాల, మార్చి 26 (జనం సాక్షి) : పరకాల పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులో అనుమతి లేకుండా రోడ్డుపై నిర్వహిస్తున్న జ్యూస్ పాయింట్ తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. హుజురాబాద్ ప్రధాన రహదారిపై ఆనుకొని ఉన్న జ్యూస్ పాయింట్ యజమాని పలు మల్టీ వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు, ఇతర షాపు యజమానులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వక్ఫ్ బోర్డ్ షాప్ లీజ్ పై ఉండగా సబ్లీస్ తీసుకొని వాక్ఫోర్డ్ సంస్థకు రెంట్ కట్టడం వర్ఫోర్డు కమిటీని సైతం లెక్కచేయకుండా అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై రేకుల షెడ్డు నిర్మించి నిర్మించుకొని జ్యూస్ పాయింట్ పెట్టి రోడ్డును కూడా ఆక్రమించుకొని మరొకరికి అద్దెకు టిఫిన్ సెంటర్ కి ఇచ్చి రోడ్డు మొత్తం బ్లాక్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. 30 ఏళ్లుగా జీవిస్తున్నటువంటి ఆటో కార్మికుల పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ అడిగిన వారిని దిక్కున్నచోట చెప్పుకోపో అంటూ నానా రకాలుగా వేధిస్తున్న జ్యూస్ పాయింట్ యజమానిపై ఆటో కార్మికుల సైతం పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన దేనిని లెక్కచేయకుండా నడిరోడ్డుపై దర్జాగా మల్టీ వ్యాపారామ్ కొనసాగిస్తున్న యజమాని అల్లావుద్దీన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని జ్యూస్ పాయింట్ తొలగించాలని కమిషనర్ ను కోరారు.

# కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు



వరంగల్ ఎంజీఎం, మార్చి 26(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు, వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు కొండ సురేఖ మురళీధర్ రావు గార్ల కుమార్తె అయిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు కొండ సుష్మిత పటేల్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు.బుధవారం రోజున 42వ డివిజన్ రంగశాయిపేటలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆధ్వర్యంలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గుండు చందన, పూర్ణచందర్ కేకును కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు.అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ మరియు మహా అన్నదాన కార్యక్రమాలలో 42 డివిజన్ కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు. ఈ కార్యక్రమాలలో తూర్పు సోషల్ మీడియా ఇన్చార్జ్ సోమ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలుగొడ్డ అనిల్, జినుక రమేష్, కర్ర కుమార్, విలాసాగరం శ్రీనివాస్, ఎండి బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకోడెపాక బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ ఎన్నిక

శాయంపేట, మార్చి 26 (జనం సాక్షి): శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా సవాసి రమేష్, ఉపాధ్యక్షులుగా పైండ్ల శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా దాసరి రవి ఎన్నికైనట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, మనోహర్ రెడ్డి,మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శాయంపేటలో బిఆర్ఎస్ జెండా ఎగురేస్తాం అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, మారేపల్లి నందం, విజయ్, శ్రావణ్, మేకల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్పిలో వేసవి ఉపశమనం చర్యలు చేపట్టాలి

● ఎస్ఈ కి వినతి పత్రం అందించిన సిఐటియు నాయకులు

రామకృష్ణాపూర్, మార్చి 26 (జనంసాక్షి) : మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్పి లో పని చేస్తున్న కార్మికులు, పెరుగుతున్న ఎండల నుండి ఉపశమనం పొందడానికి అధికారులు చర్యలు చేపట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సిహెచ్పి ఎస్ఈ చంద్రమౌళి కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఉపరితల గనిలో పని చేస్తున్న కార్మికులకు అందిస్తున్న మాదిరిగానే సిహెచ్పి లో పని చేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేయాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. సిహెచ్పి కార్మికులను ఓసి కార్మికులతో సమానంగా చూసే విధంగా గుర్తింపు సంఘం అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు. ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం వల్లనే పెండింగ్ లో ఉన్న ప్రమోషన్స్ కార్మికులకు రావడం లేదని ఆరోపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్యదర్శి అల్లి రాజేందర్, ఫిట్ సెక్రటరీ ఆయిందాల శ్రీనివాస్ ఉన్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం కోసం దరఖాస్తు చేసుకోండి

● ఏవో గంగ జమున

శాయంపేట, మార్చి 26 ( జనం సాక్షి): శాయంపేట మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం ( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ ) క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలకై ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 కు గాను మహిళా ఎస్సి, ఎస్టి మరియు జనరల్ రైతుల నుండి (50 % సబ్సిడీ పై ) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వ్యవసాయ అధికారి తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్స్ -5, తైవాన్ స్ప్రేయర్స్-5, రోటవేటర్స్-2, కల్టివేటర్స్-3, ఎరువులు మరియు విత్తనాలు వేసుకునే యంత్రం 1, పవర్ టిల్లర్-1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 1, బండ్ ఫార్మర్ 1, వరి గడ్డి చుట్టే యంత్రం 1, డ్రోన్ 1, ట్రాక్టర్ 1 కేటాయించడం జరిగింది అన్నారు. ఈ పథకానికి ఆసక్తి కలిగిన ఎస్సీ, ఎస్ టి మరియు జనరల్ మహిళా రైతులు దరఖాస్తు తో పాటుగా, కొత్తగా జారీచేసిన పట్టాదార్ పాస్ పుస్తకం కాపీ, ఆధార్ కార్డు కాపీ, కుల ధ్రువీకరణ పత్రం, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకై రిజిస్ట్రేషన్ పేపర్స్ తో ఫోటో అతికించిన దరఖాస్తును శాయంపేట మండల వ్యవసాయ కార్యాలయంలో 29 వ తేదీ లోగా దరఖాస్తులు అందజేయవలసిందిగా కోరారు.

# ఘనంగా బంగారు మైసమ్మ కళ్యాణ మహోత్సవం

- వెన్నం శ్రీకాంత్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో కళ్యాణం



**మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 26 (జనం సాక్షి) :** జిల్లాలోని రెడ్యాల గ్రామంలో బంగారు మైసమ్మ దేవస్థానంలో దేవీ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.గ్రామ పెద్దలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యానం లో ఎంతో ఆధ్యాత్మికంగా సంతరించుకుంది. భక్తుల సందడి మధ్య, వేద మంత్రోచ్చారణలతో, పవిత్ర మంగళ వాయిద్యాల నడుమ ,ఒగ్గు పూజారులు పూజల మధ్య అమ్మవారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉత్సవం సందర్భంగా గ్రామంలో హారతులు, సంబరాలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అమ్మవారి కళ్యాణానికి హాజరైన భక్తులు తమ మనోరథాలను చెబుతూ, సద్భావ-నతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.., సంవత్సరం విడిచి సంవత్సరం మైసమ్మ అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.రైతులు, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు ,పశుపక్ష్యాధులు సమృద్ధిగా వుండాలని ఈ కల్యాణం నిర్వహిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ పాల్వాయి రామోహన్ రెడ్డి,మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం,జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బండారి వెంకటరమణ ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగంధర్ వార్డెన్ మోహన్ భిక్షపతి ,సురేందర్ రెడ్డి, నర్మింగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి లేని పాలన : ఎస్ఎఫ్ఐ




**శాయంపేట,మార్చి 26 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి లేని పాలన కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజున ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో శాయంపేట సెంటర్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఏరుకొని తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రభుత్వ పాలన బాగోలేదన్నారు. రాష్ట్రంలో 7,200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబల విద్యార్థులు పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాయంపేట మండల అధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ ,సాయి కుమార్ ,అఖిల్, కన్నారావు సన్నీ, శశాంక్ ,మంద అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన మోడల్ క్రీడా విద్యార్థుల ఎంపిక

**కొత్తగూడ మార్చి 26 (జనంసాక్షి) :** ఉమ్మడి జిల్లా స్థాయి గెలిచిన మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపికలు స్థానిక ఎం ఎస్ ఎస్ కొత్తగూడలో ప్రారంభించడం జరిగింది.ఈ ఎంపిక ఉమ్మడి జిల్లాల నుండి మొదటి రోజు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.మరిన్ని ఎంపికలు ఈనెల 27,28 తేదీల్లో స్థానిక మోడల్ స్కూల్ లో ఎంపిక చేయడం జరుగుతుందని మహబూబాద్ స్పోర్ట్స్ ఆఫీసర్ చుంచ కొమ్మాలు తెలపడం జరిగింది.ఈ ఎంపికకు ముఖ్య అతిథిగా ఏటిడిఓ భాస్కర్ ఐటీడీఏ నోబెల్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత పిడీలు, పీఈటీలు వెంకన్న,రమేష్,నాగేశ్వరరావు,లక్ష్మి కోచ్ ధనంజి సుధీర్ పాల్గొన్నారు.

# విశ్వదీప్తి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

- నవోదయ ఎగ్జామ్స్ లో ఉత్తీర్ణత




**మల్హర్, మార్చి 26(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరిధి లోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదివి నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు పాసైనా విద్యార్థులు శరణ్య,సాయి మాణిదీపిక లకు విశ్వదీప్తి పాఠశాల ప్రిన్సిపాల్ ఎంకె సుదర్శన్, వైస్ ప్రిన్సిపాల్ మెర్సీ వర్గీస్, పాఠశాల ఉపాధ్యాయులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు.అంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా విద్యార్థులకు విద్యాతో పాటు క్రమశిక్షణ, జనరల్ నాలెడ్జి, స్పోర్ట్స్ అన్నింటిలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్లో సీజైన వాహనాలకు వేలం

- గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి



**మహబూబాబాద్ జిల్లా మార్చి 26 (జనం సాక్షి) :** నేడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుంది. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ఒక ఆటో, 15 ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు ఇరవై వేలు రూపాయలు బ్యాంకు ద్వారా ఈఎండి గా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా గురువారం ఉదయం పది గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు.

## పశువుల రహదారి వేలం

**బచ్చన్నపేట మార్చి 25 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రం లోని గ్రామపంచాయతీలో బుధవారం పశువుల రహదారి పాట వేలం వేయగా 5 లక్షల 18 వేల రూపాయలు మంచాల వినయ్ కైవసం చేసుకున్నారు. తై బజార్ ను రూపాయలు 2,55,000/- లతో దేవిని నాగేష్ డక్క 27,000/- రూపాయలతో మంచాల వివేక్ పాట పాడి వారి పేరు మీద నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి. పంచాయతీ ఈవో. ఎంపీడీవో గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## స్విమ్మింగ్ క్రీడాకారులకు జీఎం అభినందన



**భూపాలపల్లి, మార్చి 26 (జనం సాక్షి):** భూపాల్ పల్లి ఏరియా సిమ్మింగ్ పూల్ నందు డిసెంబర్ నెలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో మెడల్స్ సాధించి.. విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి సిమ్మింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, జీఎం కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం చాలా అభినందనీయమని వీరిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు కూడా అభినందనీయులని, క్రీడల పట్ల ప్రతి ఒక్కరు అంకితభావంతో సాధన చేస్తూ క్రీడల్లో పాల్గొని బహుమతులు సాధించి ఉన్నత చదువులు ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే వీరికి స్విమ్మింగ్ నేర్పించిన కోచ్ పాక శ్రీనివాస్ నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైపీఎం క్రాంతి కుమార్ ,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, కోచ్ రాజమౌళి, అధికార ప్రతినిధి కావూరి మారుతి ప్రకటనలో తెలియజేశారు .



## సింగరేణి ఉద్యోగస్తులకు ఉగాది శుభాకాంక్షలు

**భూపాలపల్లి, మార్చి 26 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి కార్యాలయంలో ఉగాది పండుగ సందర్భంగా సంస్థ సిఎండీ బలరాం నాయక్ ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు . దానికి సంబంధించిన ప్రతులను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి జిఎం కార్యాలయంలోఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం. కవింద్ర, జ్యోతి ఐ ఈ డి, సురేఖ ఫైనాన్స్ ,శ్రావణ్ కుమార్ సీనియర్ పిఓ పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

# తపస్పల్లి డ్యాంకు కు నీళ్లు విడుదల

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనగుల శ్వేతా వెంకన్న



**బచ్చన్నపేట మార్చు 25 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బొమ్మకూరు డ్యాం నుండి తపస్పల్లి డ్యాంకు నీళ్లు విడుదల చేసినట్టు చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న. బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి తెలిపారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి పంటలు ఎండిపోతున్నాయని తెలియజేయడంతో ఆయన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్ కు నీటిని విడుదల చేయాలని గత కొన్ని రోజులుగా నీటిపారుదల శాఖ ఈ ఈ, ఏఈలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. మంత్రులతో మాట్లాడి నీటిని తపస్పల్లి డ్యామ్ కు పంపింగ్ , నీళ్లు విడుదల చేయడం జరిగింది అని తెలియజేశారు. అల్వాల ఎల్లయ్య,జంగిటి విద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సర్టిఫికెట్స్ సకాలంలో అందించాలని వినతి

**నడికూడ, మార్చి 26 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి కావలసిన కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్స్ సకాలంలో అందించాలని యువజన కాంగ్రెస్ నడికూడ మండల అధ్యక్షుడు అప్పం కుమార స్వామి కోరారు. బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడికూడ మండల తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ అందుకు కావలసిన సర్టిఫికెట్స్ కోసం యువత, ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని, ఎలాంటి జాప్యం లేకుండా ఒకటి, రెండు రోజుల్లో అందించి యువతకు సహకరించాలని కోరారు.

## వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తు ఆహ్వానం

**మహబూబాబాద్ ప్రతినిధి(జనంసాక్షి) :** వ్యవసాయ యాంత్రీకరణ పథకం( సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ఎమ్ఏఎమ్) పథకము ద్వారా, వివిధ వ్యవసాయ పనిముట్లకు, మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు. దరఖాస్తు చేయు మహిళా రైతులు, వారి పేరు మీద భూమిపట్టాదారు పాస్ బుక్కు, మరియు ట్రాక్టర్ పనిముట్ల కొరకు, ట్రాక్టర్ ఆర్ సి, ఆధార్ కార్డు జిరాక్స్ తో వ్యవసాయ యంత్రీకరణ దరఖాస్తు ఫారం నింపి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు. మహిళా రైతులలో సన్న, చిన్న కారు రైతులకు ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు. 50 శాతం సబ్సిడీ మీద దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ :28.03.2025 అర్హులైన రైతులు అప్లై చేసుకోగలరని వారు తెలిపారు.

